మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 145 | 22 బుధవారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

● తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు
● తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్,ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్



భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది.

## కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు

● ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా ● హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది
● కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు ● కురచ బుద్ధి చాటుకున్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్21 నేషనలిస్ట్ వాయిస్

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే దిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు.

### భూ వివాదాల పరిష్కారంలో
## తెలంగాణకు కొత్త దిశ

● కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్
● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



ఖమ్మం,ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్

భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.



## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

● బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలాంటి మాటలా
● మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్

ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. ఓ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావించారు. బాధ్యాతాయుతమైన ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై.. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఖర్గే.. మోదీపై పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న మోదీని ఉగ్రవాదిగా సంబోధించే ముందు.. ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని మల్లికార్జున్ ఖర్గే గుర్తుపెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. కశ్మీర్ వేర్పాటువాద ఉగ్రవాది యాసిన్ మాలిక్‌తో చర్చలు జరిపిన విషయం ఖర్గేకు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. రాజకీయాల్లో మరీముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని.. కానీ ఈ ప్రయత్నంలో వ్యక్తిగత దూషణలకు చోటులేదని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ కావాల్సినంత విషం కక్కారని ఆగ్రహించారు.

### ఇథనాల్ వాడకంపై
## దృష్టి సారించాలి

● ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలి
● కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్



భవిష్యత్‌లో 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధన సరఫరాలో ఆటంకాలు ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరముందన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఇంధన రంగం 87 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందుకోసం ఏకంగా ఏటా రూ.22 లక్షల కోట్లను ఖర్చుచేస్తోంది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంధన ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలి. కేవలం ఇథనాల్‌తోనే కాకుండా చెత్త నుంచి హైడ్రోజన్ తయారీ వంటి వినూత్న పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలని గడ్కరీ అన్నారు. పెట్రోల్ ఉత్పత్తుల్లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తోసిపుచ్చారు.

## తమిళనాట ముగిసిన ఎన్నికల ప్రచారం
## 23న పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

చెన్నై,ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్



తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. పశ్చిమ బెంగాల్‌లోనూ మొదటి విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బెంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడులో తుదిరోజు అన్ని పార్టీల అగ్రనేతలు ముమ్మర ప్రచారం నిర్వహించారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్.. తన నియోజకవర్గం కొళత్తూరులో చివరి రోజు ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే వారికి తానో ప్రమాదకారిని అని హెచ్చరించారు.

## 23న ఎపి ఈసెట్ ప్రవేశ పరీక్ష

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా
25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి


హైదరాబాద్,ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్

ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటి స్తున్నామని అన్నారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్‌టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరిచారు. వెంటనే ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్ళైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్ట్‌ల్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్‌తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు.



## ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు

● మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు ● ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు ● అలా అనలేని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే



చెన్నై,ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీఎంకే–భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే నని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21(నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారులు ఎంపీడీవోలు ఏటీఎంలు సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం 168 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరిందని ముఖ్యంగా ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా ధాన్యం వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని టెంట్లు తాగునీరు విద్యుత్ వసతి కల్పించడంతో పాటు టార్పాలిన్లు ప్యాడీ క్లీనర్లు తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని కూలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని తాలు తడి లేకుండా శుభ్రంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

-బూర్గంపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మికతనిఖీ

రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి-భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21(నేషనలిస్ట్ వాయిస్):**

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ బూర్గంపహాడ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు విద్యా కార్యక్రమాల అమలు పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ డ్రాయింగ్ పోటీలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని మరింత విస్తృతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతి భోజనం పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సదుపాయాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల కిచెన్ షెడ్‌ను పరిశీలించి మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాజా కూరగాయల వినియోగం ఆహార తయారీ వడ్డింపులో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రత తాగునీరు మరుగుదొడ్ల సదుపాయాలపై కూడా ఆరా తీశారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి..బూర్గంపహాడ్ వ్యవసాయ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.కొనుగోలు ప్రక్రియ పురోగతి పెండింగ్ ధాన్యం వివరాలు తెలుసుకుని సన్న దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు వేర్వేరు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని లైటింగ్ తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని అధికారులను ఆదేశించారు. పిఆర్-- 126 దొడ్డు రకం ధాన్యం నాణ్యతపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్యపై పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో స్పష్టత తీసుకువచ్చి రైతులకు నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ప్రతి రైతు వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని ఎవరూ నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు రిజిస్టర్ రసీదు పుస్తకాలను పరిశీలించి నమోదు విధానాన్ని సమీక్షించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీవో జమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ వినతి పత్రం







**మంచిర్యాల ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఈరోజు మంచిర్యాల లో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు ఎంపీగడ్డం వంశీకృష్ణ నివాసంలో వారిని కలిసి మందమరి రైల్వే స్టేషన్ లోని ప్రధాన సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది

**మందమరి రైల్వే స్టేషన్ ప్రధాన సమస్యలు**

మందమరి రైల్వే గేట్ సమీపంలో అండర్ బ్రిడ్జి గత ఐదు సంవత్సరాల నుంచి కొనసాగుతూనే ఉంది ఇప్పటివరకు బ్రిడ్జి పనులు పూర్తికాలేదు రైల్వే మెయిన్ లైను మూడవ లైను వేసి నందున రైల్వే గేటు మూసి వేయబడినది గేటు మూసి వేయబడినందున నార్లాపూర్ ఊరు రామకృష్ణాపూర్ మందమర్రి ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అండర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి అయ్యేవిధంగా రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రజలకు అండర్ బ్రిడ్జి రవాణా సౌకర్యం కల్పించగలరని మనవి మందమరి రైల్వే స్టేషన్ లో రామగిరి ప్యాసింజర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ టతెలంగాణఉ మరియు సింగరేణి ప్యాసింజర్ రైళు ప్రయాణికుల సౌకర్యార్థం నిలుపుదల చేయగలరు మందమరి రైల్వేస్టేషన్లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి మూడో లైన్ వరకే పరిమితం చేశారు దానిని పూర్తిగా నాలుగో లైన్ పై నుండి మందమరి పోయే ప్రయాణికులు సౌకర్యార్థం పూర్తిగా నిర్మించగలరు నూతనంగా నిర్మిస్తున్న మందమర్రి రైల్వేస్టేషన్లో వికలాంగుల వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ సౌకర్యం కల్పించగలరు. మందమర్రి రైల్వే స్టేషన్ లో టికెట్ బుకింగ్ కౌంటర్ ఇరువైపులా ఏర్పాటు చేయగలరు పై విషయాలు సామాజిక దృక్పథంతో ఆలోచించి ప్రజల సౌకర్యార్థం పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేయగలరని మనవి సామాజిక ఉద్యమ నమస్కారములతో పెద్దపల్లి సత్యనారాయణ వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మనాల మోహన్ రెడ్డి

**ఏర్గట్ల ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల,: ఏర్గట్ల మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో పలువురు బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బద్దం లింగారెడ్డి తండ్రి బద్దం గంగారెడ్డి అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న ఆయన, వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం, ఇటీవల మృతి చెందిన దుబ్బల శేఖర్ నివాసానికి వెళ్లి, వారి కుమారులైన రాజేందర్, రమేష్, రవిలను మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ సమయంలో మనాల వెంట రెండ్ల రమేష్, నాగేంద్రనగర్ సర్పంచ్ సందే రంజిత్, ఎండీ మునీర్, జూంగల గణేష్, రొక్కెడ సంజీవ్, దొబ్బల మహేష్, లూనా సాయన్న, కోరిపెల్లి లింగారెడ్డి, కమ్మర్‌పల్లి మండల అధ్యక్షుడు సుంకేట రవి, బుచ్చి మల్లయ్య, రాజేంద్రనగర్ సర్పంచ్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.








# సీజ్ చేసిన ఇసుకకు 23న బహిరంగ వేలం

**ఏర్గట్ల ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల, : మండలంలోని దోమచంద గ్రామంలో ఇటీవల అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలకు ఈ నెల 23న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలో సీజ్ చేసిన సుమారు 200 ట్రిప్పుల ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. దోమచంద గ్రామ శివారులోని గోదావరి వద్దే ఈ వేలం ప్రక్రియ జరుగుతుందని వివరించారు. ఆసక్తి ఉన్న వారు రూ. 20,000 నగదు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని ఎంఆర్ఓ సూచించారు.




# పంట పొలాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

**ఏర్గట్ల ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల,: మండలంలోని తోర్తి గ్రామంలో మురుగునీరు పొలాల్లోకి చేరి పంట నష్టం జరుగుతుందన్న రైతుల ఫిర్యాదుపై సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవ్య స్పందించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఆయన తోర్తి గ్రామాన్ని సందర్శించి పంట పొలాలను, డ్రైనేజీ కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, గ్రామస్థులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్, అధికారులు, రైతులు సమన్వయంతో చర్చించుకుని ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్ ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ), ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



షీ టీం ఇన్చార్జ్ నర్సింలు ఆధ్వర్యంలో...

# బాలంపేట్ కేజీబీవీ లో షి టీం అవగాహన కార్యక్రమం....

దౌల్తాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,21

వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలంపేట్ కేజీబీవీ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు హాజరై విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై నేరాలు, నిర్భయ, పోక్సో చట్టాలు, అత్యవసర సేవల నంబర్లు (100, 181), సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలు (హెల్ప్‌లైన్: 1930)పై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ శ్రీమతి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యురాలు బి.సావిత్రి పాల్గొన్నారు.






## వికారాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు

వికారాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,21

వివరాల ప్రకారం, ఒక ఎక్స్‌ప్రెస్ రైలు తనిఖీల సమయంలో ఎక్సైజ్ అధికారులు అనుమానాస్పదంగా కనిపించిన బ్యాగులను తనిఖీ చేయగా, అందులో సుమారు 24 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, గంజాయి ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలించాలనుకున్నారు అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రాంతంలో అక్రమ రవాణాపై కట్టడి చేసేందుకు ఎక్సైజ్ శాఖ తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు.




## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన

### గ్రామ యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్

నంగునూరు నేషనలిస్ట్ వాయిస్

సిద్దిపేట నియోజకవర్గంలో ని నంగునూర్ మండలం లో ని పాలమాకుల గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు గ్రామ యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కూలీలతో మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. తరచూ నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసర్ల రాజు యాదవ్ తో పాటు అసర్ల శ్రీనివాస్, బండి శ్రీనివాస్, వర్ధలు మల్లేశం, వరదోల్ తిరుపతి, పల్లె వెంకట్, వరదోల్ సాగర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, పెర్కా నవీన్ కుమార్, ఆసర్ల ప్రశాంత్,సుంచు సతీష్, ఏటీ రంజిత్,వరదోలు రమేష్,ఏటీ బాబు, ఎండీ రియాజ్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కో-ఆపరేటివ్ సొసైటీ అండగా నిలవాలి: ఎస్పీ స్నేహ మెహ్రా






వికారాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,21

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన పురోగతి, సిబ్బందికి అందించిన రుణ సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలను కార్యనిర్వాహక సభ్యులు ఎస్పీకి వివరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి కో-ఆపరేటివ్ సొసైటీ ఆర్థిక బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సిబ్బంది పిల్లల విద్య కోసం మెరిట్ స్కాలర్‌షిప్‌లు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ (ఎక్స్‌ప్రెస్) రుణాలు, విధి నిర్వహణలో అకాల మరణం సంభవించినప్పుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు.

అలాగే పదవీ విరమణ పొందిన సభ్యులకు గౌరవప్రదంగా ఆర్థిక బహుమతులు అందజేయడం జరుగుతోందని, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కార్యనిర్వాహక సభ్యులు తరచుగా సమావేశమై సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, పారదర్శక పాలనతో ప్రతి సభ్యునికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందికి అండగా నిలవడమే సొసైటీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఆర్ఐ నాగరాజు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. అశోక్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సొసైటీ డైరెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కో-ఆపరేటివ్ సొసైటీ అండగా నిలవాలి

### ఎస్పీ స్నేహ మెహ్రా.

వికారాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,21

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన పురోగతి, సిబ్బందికి అందించిన రుణ సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలను కార్యనిర్వాహక సభ్యులు ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి కో-ఆపరేటివ్ సొసైటీ ఆర్థిక బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సిబ్బంది పిల్లల విద్య కోసం మెరిట్ స్కాలర్‌షిప్‌లు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ (ఎక్స్‌ప్రెస్) రుణాలు, విధి నిర్వహణలో అకాల మరణం సంభవించినప్పుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. అలాగే పదవీ విరమణ పొందిన సభ్యులకు గౌరవప్రదంగా ఆర్థిక బహుమతులు అందజేయడం జరుగుతోందని, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కార్యనిర్వాహక సభ్యులు తరచుగా సమావేశమై సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, పారదర్శక పాలనతో ప్రతి సభ్యునికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందికి అండగా నిలవడమే సొసైటీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఆర్ఐ నాగరాజు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. అశోక్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సొసైటీ డైరెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పరిగి మున్సిపాలిటీలో నామినేషన్లు దాఖలు....

పరిగి, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,21

పరిగి మున్సిపల్ కార్యాలయంలో కో-ఆప్షన్ సభ్యుల పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మంగళవారం నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, అభ్యర్థులు విజయం సాధించి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కొనుగోళ్లల్లో జాప్యం

- లారీలు రాకపోవడంతో మండుటెండల్లో పడి గాపులు - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య

జనగామ జిల్లా ఏప్రిల్ 21(నేషనలిస్ట్ వాయిస్):

ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రిఅహల్య అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఐలమ్మ మార్కెట్ యార్డులోని సిపిఎం ఆధ్వర్యంలో రైతులు పండించిన మక్కలను కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారులిఅనంతరం సిపిఎం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా అహల్య పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో పాలకుర్తిలోమార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసి సుమారుగా 20 రోజులు గడుస్తున్నప్పటికీ 12,000 కింటాలు మాత్రమే కాంటా పెట్టారని వాటిని గోదాంకు తరలించడం లారీలు రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తెచ్చి రోజులు గడుస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. రాత్రి వేళల్లో పందుల బెడద, పగలు కోతుల బెడదతో రైతులు పడిగాపులు పడుతున్నారని మండలంలో సుమారుగా రైతులు 9000 ఎకరాలు సాగు చేసి రెండు లక్షల 69,500 కింటాలు మక్కాలు పంట సాగు చేశారని మండల కేంద్రంలో పాలకుర్తిలో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం వల్ల కొడకాండ్ల, దేవర్పుల మండలాల నుండి రైతులు మొక్కలు అమ్ముకోవడానికి పాలకుర్తి కి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు, మార్కెట్లోకి తరలించిన దాన్యం కాంట్రా కాక లారీ లేక రోజులు ఎదురు చూసి బయటికి తీసుకెళ్లి ప్రైవేటు వ్యాపారస్తులకు 1800 1900 రూపాయలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోయారని తెలిపారు, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 2400 రూపాయలు అందే విధంగా చూడాలని రైతు పండించిన ప్రతి గింజను



ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఐకెపి కేంద్రాలను మండలంలోని అన్ని గ్రామాలలో ప్రారంభించాలని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని మొక్కజొన్న కేంద్రాలను మండలంలోని అదనంగా రెండు మూడు కేంద్రాలను ఏర్పాటు చేసి పాలకుర్తి సెంటర్ ను కొనుగోలు వేగవంతం చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారులిఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, వివిధ గ్రామాల నాయకులు పనికర భాస్కర్, చిక్కుడు వెంకన్న, కాకర్ల రమేష్, యాకయ్య, కె చిన్న సోమయ్య, ఎం కన్నా, బి వెంకన్న, జి సోమ నరసయ్య, జి మాధవి, కే ఎల్లమ్మ, తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ చిత్ర మిశ్రా - గ్రామాల్లో మంచినీటి బావులు పరిశీలన

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఎండలు పెరుగుతున్నందున.. గ్రామాల్లో ప్రజలకు మంచి నీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు. మంగళవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్, కాట్నపల్లి పంచాయితీ పరిధి మల్లన్నపల్లి గ్రామాల్లో ఉన్న మంచినీటి బావులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయా గ్రామాల్లో జనాభా అవసరాలకు అనుగుణంగా నీటిని అందించి.. నీటి సమస్య తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. ఇందుకోసం మంజూరైన ప్రభుత్వనిధులతో పెండింగ్ పనులు తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్‌లలో ఎక్కడైనా లీకేజీలు ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని, నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వాటి పూర్తి వివరాలను సమర్పించాలని సంబంధిత నోడల్ అధికారులకు, ఎంపీఓలకు సూచించారు. గ్రామాల్లో ఉన్న సింగిల్ ఫేజ్ మోటార్లు, చేతి పంపుల స్థితి, వాటి వినియోగంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించారు. దీర్ఘకాలికంగా సమస్యను పరిష్కరించేందుకు శాశ్వత ప్రణాళిక రూపొందించాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ గనుల శాఖ అధికారులకు సూచించారు. డిపిఓ జగదీశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ శ్రీనివాస్, ఏఈ, డీఈ వినయ్, ఎంపీడీవో వేణుగోపాల చారి, ఎంపీ ఓ రాజగోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.



# డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పి.ఏ.డి) పై అవగాహన అత్యవసరం

- యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ వైద్యులు .డా. ప్రభాకర్ సీనియర్ కన్సల్టెంట్, - వాస్కులర్ సర్జన్, ఎండో వాస్కులర్ సర్జన్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వైద్యులు .డా. ప్రభాకర్ మాట్లాడుతూ, డయాబెటిస్ ఉన్న వారిలో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ సమస్య వేగంగా పెరుగుతోందని ఆయన వివరించారు. పి.ఏ.డి అనేది కాళ్లకు, పాదాలకు వెళ్ల రక్తనాళాలు ఇరుకుగా లేదా మూసుకుపోవడం వల్ల రక్తప్రసరణ తగ్గిపోవడం జరుగుతుంది అని తెలిపారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి కూడా తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా.ప్రభాకర్ స్పష్టం



చేశారు. ఈసందర్భంగా కరీంనగర్ జిల్లా వాసులకు ప్రతి నెల మూడవ మంగళవారం ఉదయం 10 గంటల. నుండి సాయంత్రం 4 గంటల వరకు యశోద మెడికల్ సెంటర్ లో ఓపిడీలు నిర్వహించబడుతున్నాయని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ప్రభాకర్ పాటు యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది నవీన్ చక్రవర్తి, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# సాయి జీనియస్ హై స్కూల్ లో ప్రీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ చౌకి మాట్లాడుతూ విద్యార్థులకు చదువులపై ఆసక్తిని పెంచడమే కాకుండా వారిలో మరింత సృజనాత్మకత పెంపొందించడానికి మరియు ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీలో ప్రవేశిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని .ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌను టోపీలు ధరించి సర్టిఫికెట్ అందుకున్నారు ఇట్టి కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సుధ చౌకి, చిన్నారులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఖబడ్దార్ అజయ్ తుమ్మల గురించి మాట్లాడితే సహించేది లేదు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21**

మాజీ మంత్రి పుట్టినరోజు పేరిట పార్టీ ప్రోగ్రాం చేసుకున్నారు . పోయిన పది సంవత్సరాలనుండి ఏమి చేసారు ? కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా వున్నారు .మీకు భగవంతుడు ఇచ్చిన ఆరోగ్యాన్ని ఇప్పటికయినా మంచి కోసం వాడండి . మీరు చేసిన ఆరాచకం ఇంకా ప్రజలు మర్చిపోలేదు . మీరు పోలీసులని వాడుకున్నట్లు ఎవ్వరూ వాడుకోలేదు . పోలీసులకి విలువలు లేకుండా చేసారు . పది కన్టన్సీల్లో మీరు ఎక్కడైనా నించోండి మీ పై తుమ్మల దాకా ఎందుకు నేను చాలు . గతంలో మేము పెట్టిన ఫ్లెక్సీలు తీయించారు..పీ రఘునాథపాలెం మండలంలో నాపై కేసులు పెట్టారు . మమ్మల్ని ఇబ్బంది పెట్టినట్లు తుమ్మల ఇబ్బంది పెట్టారా . రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ల్లో పోటీ చేసి అభాసుపాలు కావడం తప్ప ఏమి లేదు . బిఆర్ఎస్ చేసినట్లు మేము చేస్తే మిమ్మల్ని ఉరికించి కొట్టె పరిస్థితి తెచ్చుకోవద్దు . మీకేమైనా సమస్య ఉంటే చెప్పండి మేము చేసిపెడతాం . కబడ్దార్ అజయ్ తుమ్మల గురించి మాట్లాడితే సహించేది లేదు . పెద్దాయన దాకా అవసరం లేదు నీకు నేను చాలు నీకు దమ్ముంటే నామీద గెలువు .





# యాదమ్మ కి నివాళ్ళులు అర్పించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21**

మంగళవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన మునగాల యాదమ్మ మంగళవారం ఉదయం వారి స్వగృహం నందు మృతిచెందిన విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ధ్వారా తెలుసుకొని యాదమ్మ గృహానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి అంజలి ఘటించి ఘననివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి కుటుంబ సభ్యులని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి మనో ధైర్యం గా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం తన సొంత నిధుల నుండి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గుర్రం రాకేష్ రెడ్డి, గిజ్జున్, మల్లేష్, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు

- కలెక్టర్ చిత్రా మిశ్రా - చొప్పదండిలో వసతి గృహం ఆకస్మిక తనిఖీ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థుల భద్రతకు, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చొప్పదండిలోని ఎస్సీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, మరుగుదొడ్లు, డార్మెటరీ హాల్, భోజనశాల పరిశీలించారు. మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సిబ్బంది హాస్టల్లోనే ఉండాలని.. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిపిఓ జగదీశ్వర్, తహసిల్దార్ నవీన్ కుమార్, వార్డెన్ కుమారస్వామి తదితరులు ఉన్నారు



# స్తంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి తుమ్మల ఆహ్వానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21**




ఖమ్మం పట్టణం లో స్వయంభూవై వెలసిన సంభాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం(గుట్ట) నందు ది. 28-04-2026 నుండి ది.02-05-2026 వరకు జరగనున్న శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భం గా మంగళవారం అనగా .మంగళవారం రోజు ఉదయం శ్రీ స్వామి వారి బ్రమ్మోత్సవాలు రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని ఆహ్వానించటం జరిగినది. ఈ కార్యక్రమములో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్ కుమార్ , కార్యనిర్వహణాధికారి ఓజగన్మోహన రావు, అభివృద్ధి కమిటీ సభ్యులు రవి, సాయి, చల్ల మధు, నాగేంద్ర, సీతారాములు, రాధికా , ఇతర సభ్యులు, అర్చకులు నరహరి రామకృష్ణ చార్యులు , సాయిరాం శర్ (వేదపండితులు) పాల్గొన్నారు.స్వామివారి సేవలో, డా.కూరపాటి ప్రదీప్ అభివృద్ధి కమిటీ చైర్మన్ .

# కార్మికులకు నష్టం చేస్తున్న వివిధ సంస్థల యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలి. సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21**

జిల్లాలో కార్మిక శాఖ నిబంధనలను అమలు చేయకుండా కార్మికులకు నష్టం చేస్తున్న వివిధ పరిశ్రమలు , షాపులు , సంస్థల యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రపంచ కార్మిక దినోత్సవం లిమేడే" రోజున అన్ని రంగాల కార్మికులకు వేతనంతో కూడిన సెలవును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రపంచ కార్మిక దినోత్సవం "మేడే" కార్యక్రమాన్ని ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అధికారికంగా నిర్వహించాలని జ×ఖ ఆధ్వర్యంలో జిల్లా (ాూూ ) కార్మిక శాఖ అధికారి నజీర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ నాయకులు గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# పకడ్బందీగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయండి..

పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి..

రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి..

అన్ని వసతులు కల్పించాలి..

రైతులకు వెంటవెంటనే డబ్బులు అందించాలి..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

వరి ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష.

**కరీంనగర్ బ్యూరో ప్రజా సాక్షి**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీ ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించడంతో పాటు అన్ని వసతులు కల్పించాలన్నారు. రైతులకు ధాన్యం అమ్మిన వెంటనే డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 318 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే 31 కేంద్రాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన కేంద్రాలను రెండు రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధర పొందగలరని, అందువల్ల కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. పౌర సరఫరాలు, డీఆర్‌డీఓ, సహకార, మార్కెటింగ్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కొనుగోళ్లు సజావుగా సాగేలాచూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, విద్యుత్ వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, శుద్ధి యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో నోడల్ అధికారులు కొనుగోలు కేంద్రాల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఐకెపి, సహకార సంఘాలు, హాకా, డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నామని, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కొనుగోళు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇటీవలే సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లిన అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కే. మహేశ్వర్, జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, డీఎం రజనీకాంత్, సహకార అధికారి రామానుజాచార్యులు, డీఆర్‌డీఓ శ్రీధర్, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్ పలు శాఖల అధికారులు అధికారులు పాల్గొన్నారు.



# 2,50,000 రూపాయల ఎల్ఓసి అందచేత

## పేద ప్రజలకు ఒక వరం సీఎం రిలీఫ్ ఫండ్

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 21**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కి చెందిన మహమ్మద్ నజీర్ కుమార్తె ఆరోగ్యం బాగాలేదని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ద్వారా తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి 2,50,000 రూపాయల ఎల్ఓసిని మంగళవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కొన్ని లక్షల మందికి ప్రాణాలు కాపాడుతుందని,పేద ప్రజలకు ఇది ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఖలీల్, కల్లెట్ల మారయ్య, బొబ్బలి శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పైపులైను రిపేరు చేపిస్తున్న సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21**

గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పాత వాటర్ ట్యాంక్ వద్ద గేటు వాలు పనులను పరిశీలించడం జరిగింది మరియు రోడ్డు పనులు పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి



# నేడు ఇంద్రన్న 26వ వర్ధంతి పాలమాకుల వద్ద ఘనంగా నివాళులు

## కార్తీక్ రెడ్డి వస్తున్నాడు నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలి

## ముచ్చింతల టిఆర్ఎస్ నాయకుడు జొన్నాడ రాఘవేందర్

**శంషాబాద్. ఏప్రిల్ 21. నేషనలిస్ట్ వాయిస్**

.



దివంగత నాయకుడు మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామం వద్ద పెద్ద ఎత్తున సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకుడు జొన్నాడ రాఘవేందర్ తెలిపారు. పిలిస్తే పలికే నాయకుడు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన పట్లోళ్ల ఇంద్రారెడ్డి మరణించి 26 సంవత్సరాల అవుతున్న సందర్భంగా రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందిన పాలమాకుల లోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హోం శాఖ మంత్రిగా విద్యాశాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా తనదైన ప్రత్యేక రాజకీయ శైలితో ప్రజలను ఆకట్టుకొని పిలిస్తే పలికే నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఇంద్రారెడ్డి మరణించినప్పటికీ ఇంకా జనం మధ్యనే ఉన్నట్లు అనుభూతి కలిగే విధంగా ప్రజలతో మమేకమయ్యారని అన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు పాల్మాకులలో జరిగే కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీలు ఏనుగు మురళీధర్ రెడ్డి. చెక్కల ఎల్లయ్య. దిద్యాల జయమ్మ శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్. మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు. పలువురు సర్పంచులు ముఖ్య నాయకులు హాజరవుతున్నందున పార్టీ నాయకులు కార్యకర్తలు స్వర్గీయ ఇంద్ర రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు

# బండి సంజయ్ కుమార్ ని కలిసిన కొండా గోపి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21**

మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ అన్నని కరీంనగర్లో వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదే విధంగా వారితోపాటు కలిసి కరీంనగర్ లో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది.



# మొక్కజొన్న కొనుగోళ్లలో షరతులు వద్దు

## ఫంగస్, సన్నాల పేరుతో రైతులపై మార్క్‌ఫెడ్ వేధింపులు దారుణం

## సాగర్ జలాలు విడుదల చేసి ఎండిపోతున్న వరిని ఆదుకోవాలి


## ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21.**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు మార్కెట్లలో పడిగాపులు కాస్తున్నా, చేతికి వచ్చిన వరి పంట కళ్ల ముందే ఎండిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దుర్మార్గమని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొక్కజొన్న కొనుగోళ్లలో ఎలాంటి షరతులు లేకుండా ప్రతి గింజనూ సేకరించాలని, ఎండిపోతున్న వరి పొలాలను కాపాడేందుకు తక్షణమే నాగార్జున సాగర్ జలాలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన రైతాంగ సమస్యలపై ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు, సాగర్ ఆయకట్టు వరి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**కొర్రీలు పెడుతున్న అధికారులు.. దళారులకే తక్కువ ధరకు..**

పెట్టుబడులు పెరిగి, ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చినా మార్కెట్‌లో సరైన మద్దతు ధర లేక రైతులు కుమిలిపోతున్నారని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ మొక్కజొన్న ధర కేవలం రూ. 1700 నుంచి రూ. 1800 వరకు మాత్రమే పలుకుతోందని, ఇది కనీస పెట్టుబడి కూడా రాని దుస్థితిని రైతులకు కల్పిస్తోందని గుర్తుచేశారు. ఇంత కష్టపడి నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువస్తే, మార్క్‌ఫెడ్ అధికారులు ఫంగస్ మరియు సన్నాల పేరుతో కొర్రీలు పెడుతూ కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పంట నాణ్యత బాగానే ఉన్నప్పటికీ, అధికారులు కావాలనే కాలయాపన చేస్తూ రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలోనూ విపరీతమైన జాప్యం జరగడంతో, రైతులు తమ పంటను కాపాడుకోలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన అగత్యం ఏర్పడిందన్నారు. తక్షణమే మార్కెట్ చైర్మన్ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని, నాణ్యత పరీక్షల పేరుతో జరుగుతున్న వేధింపులను అడ్డుకోవాలని, అలాగే ధాన్యం రవాణా విషయంలో లారీల జాప్యం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.



**కళ్లముందే ఎండిపోతున్న వరి.. సాగర్ నీళ్లివ్వాలి**

మరోవైపు ప్రకృతి ప్రకోపానికి తోడు అధికారుల అనాలోచిత నిర్ణయాలు రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయని కోటేశ్వరరావు విమర్శించారు. సాగర్ జలాలను ఆకస్మికంగా నిలిపివేయడంతో చివరి ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే చివరి దశలో నీరు అందక పొలాలు నిలువునా ఎండి పోతు న్నాయని, రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి సాగర్ జలాలను విడుదల చేసి వరి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి.**

రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కొనుగోళ్లలో ఇబ్బందులు సృష్టిస్తున్న మార్క్‌ఫెడ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అన్నదాతలను ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# ఉచిత పాలిటెక్నిక్ కోర్సులకు అనాథ బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

**తొర్రూరు, ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖవారి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థ,హైదరాబాద్ నందు 2026 ,27 విద్యా సం.నికి గాను 3 సం.ల పాలిటెక్నిక్,డిప్లొమాకోర్సులకు అనాథ బాలికలుదరఖాస్తు చేసుకోవాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామితెలిపారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో మంగళవారం నాడు దొనికెన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో ఉన్న మరియు వివిధ కారణాల వల్ల అనాథలైన బాలికలు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా ఇన్ ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సు లైన ఈ ఆరు కోర్సుల్లో ప్రతి కోర్సులో 60 సీట్లకు గాను మొత్తం 360 సీట్లలో 70 శాతం సీట్లు వివిధ కారణాల చేత అనాథలైన బాలికలకుకేటాయించబడినవని కుమారస్వామి వివరించారు. అనాథ బాలికలు పాలిటెక్నిక్ అర్హత పరీక్ష, పాలీసెట్ రాయకున్నా పర్వాలేదని కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉంటే సరిపోతుందని ఆయన తెలిపారు.ఈ కోర్సుల్లో ప్రవేశానికి ముఖ్యంగా ఉంటే తల్లిదండ్రుల డెత్ సర్టిఫికెట్, సంబంధిత హాస్టల్ లేదా హోమ్ సూపరింటెండెంట్ డిక్లరేషన్, టీసీ, ఎస్సెస్సీ మెమో, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తదితర జిరాక్స్ పత్రాలు జతపరచి పూర్తి చేసిన అప్లికేషన్ ఫారాలను ఆయా జిల్లాల్లోని బాల రక్షా భవన్, బాలల సంరక్షణ విభాగంలో సమర్పించవలెనని ఆయన సూచించారు.ఈ కోర్సుల్లో అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 23 మే, 2026 నాటి సాయంత్రం 05 గంటల వరకు అవకాశం ఉందని, ఇందులో ఎంపికైన అనాథ బాలికలకు కోర్సు పూర్తి అయ్యే మూడు సంవత్సరాల వరకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు ఉచిత వసతిని కూడా కల్పించనున్నందున అర్హత, అవకాశం ఉన్న సంబంధిత బాలికలు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని దొనికెనకోరారు.వివరములకుఅప్లికేషన్లకు ఆయా జిల్లాల్లోని స్త్రీ,శిశుసంక్షేమ, మహిళాభివృద్ధిశాఖాధికారినిసంప్రదించవలెనని దొనికెన తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జ్ పై కూడా దృష్టి పెట్టాలి!!

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి!! ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు!!

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి**

విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జ్ పై కూడా దృష్టి పెట్టి అన్ని అంశాలపై సమగ్ర పరిజ్ఞానం సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. . ఈ క్విజ్ పోటీలలో వివిధ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొత్తం 5 జట్లు పాల్గొన్నాయి. ప్రతి జట్టులో 5 మంది చొప్పున మొత్తం 25 మంది విద్యార్థులు క్విజ్ లో, వ్యాసరచనలో 25 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ హాజరై విద్యార్థులకు ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు. క్విజ్ పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. అలాగే వ్యాసరచన పోటీలలో 'ఏఐ పాత్ర' అనే అంశంపై ఉత్తమంగా రాసిన నికిత, అక్షిత, నికిత, విజయమని విద్యార్థులను ప్రశంసించారు. విజేతలైన వారందరికీ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జ్ పై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఇలాంటి క్విజ్ కార్యక్రమం విద్యార్థులలో పోటీ భావనను పెంపొందించడమే కాకుండా, వారి జ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ప్రపంచ భూమి దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ శుభాకాంక్షలు వెలువ

## - అభినందనలతో ముంచెత్తిన కార్యకర్తలు

**శంషాబాద్. ఏప్రిల్ 21. నేషనలిస్ట్ వాయిస్ .**

పెద్ద షాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ప్రముఖ వ్యాపారవేత్త దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా పెద్ద షాపూర్ గ్రామంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. వివిధ బస్సుల నుండి పలు గ్రామాల నుండి వచ్చిన ఆయన అభిమానులు కార్యకర్తలు కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన వారందరికీ భోజన ఏర్పాట్లను చేశారు. సత్యనారాయణ గౌడ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయంగా అంచలంచలుగా ఎదగాలని పలువురు నాయకులు కార్యకర్తలు అభిలాషించారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. జిల్లా జగదీష్. ఎల్గని ఉదయ్ కుమార్ గౌడ్. బొద్ధం కపిల్ దేవ్. జిల్లా శ్రీనివాస్. జిల్లా విశాల్. నాగం గిరి. కుక్కల నరసింహ. బుద్ధం శ్రీకాంత్. చంద్రకాంత్. శ్రీధర్ గౌడ్. గౌస్ పాషా. శ్రీశైలం యాదవ్. బొర్ర శేఖర్. శివ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామం మధ్యలోనే ప్రభుత్వ శాఖల భవనాలు ఉండేలా చూసుకోవాలి

## ఎక్కడో ఊరికి దూరంగా ఊరి బయట కడితే ప్రజలకు ఉపయోగకరం కాదు

## పంచాయతీరాజ్ రోడ్లు భవనాల అభివృద్ధి పై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మునుగోడు మండలం ఏప్రిల్ 21**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 161 గ్రామపంచాయతీలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల స్థితి ఎలా ఉంది.ఎక్కడెక్కడ నూతన భవనాలు నిర్మించాలి, నిర్మాణంలో ఉన్న భవనాల ప్రగతి,ఇటీవల నూతనంగా మంజూరైన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం ఎలా ఉండాలనే దానిపై మంగళవారం నల్గొండ జిల్లా మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. గ్రామపంచాయతీల భవనాలను ఆయా జనాభాలను బట్టి గ్రేడ్లుగా విభజించి అంచనాలు రూపొందించాలన్నారు.ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాలను మునుగోడు క్యాంపు కార్యాలయం మాదిరి గా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు.రాబోయే కాలంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఈ గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు గ్రామ మధ్యలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదేశాలను ఎంపిక చేసి ఆ తర్వాతే నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఒకవేళ గ్రామం మధ్యలో స్థలం దొరకని సందర్భంలో అవసరమైతే అందుబాటులో ఉన్న స్థలాన్ని కొనుగోలు చేసైన భవనాలను నిర్మించాలన్నారు.మునుగోడు నియోజకవర్గంలో మంజూరైన 58 పంచాయతీరాజ్ శాఖ రోడ్ల పనుల్లో స్థానికులను భాగస్వామ్యం చేస్తూ ప్రమాదపు మూలమలుపులు లేకుండా నేరుగా నాణ్యత గా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాదని నిర్మాణాలు నాణ్యతగా ప్రజలకు అవసరం వచ్చే విధంగా చూసే బాధ్యత మీదని వీలైనంత తొందరగా అన్ని పనులకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గిరిధర్,డిఇ భాలుచందర్,డి ఈ నాగేశ్వరరావు,ఏఈలు పాల్గొన్నారు.



# జిల్లా ముఖ్య నాయకులు, శ్రేణుల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21**

మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించనైనది. ముందుగా శ్రేణులు ప్రత్యేకంగా తయారుచేయించిన కేక్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు మరియు ముఖ్య నాయకులు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మనం అందరం కలిసి కట్టుగా క్రమశిక్షణతో ఉండి పార్టీ అభివృద్ధికొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కె కె సీ అధ్యక్షులు విప్లవ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతమల్ల రవి, ఉన్నం రాజశేఖర్,మూడుముంతల గంగరాజు యాదవ్,హఫీజుద్దీన్,మస్తాన్,రాజశేఖర్,గుమ్మా రోశయ్య ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా విభాగం బెల్లంకొండ శరత్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,వేల్పుల మురలి, శేఖర్,మెరుగు రత్నరాజు,రత్నాకర్,లింగం శ్రీనివాస్,హరినాథ్,గొల్లపూడి వీరయ్య,కిలారి వెంకటరమణ, దుర్గ, పంది రాజు గౌడ్,ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ,భవాని,సైదులు,బిక్షపతి రాథోడ్, రఫీ,యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

**పెబ్బేరు, ఏప్రిల్21 నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పరిధిలో మొక్కలు నాటి ఎమ్మెల్యే దంపతులకు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, పర్యావరణం పట్ల ఎంతో మక్కువ చూపిస్తారని కొనియాడారు. వారి వివాహ వార్షికోత్సవం రోజున ఆడంబరాలకు వెళ్లకుండా, పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటడం ద్వారా కార్యకర్తలకు, ప్రజలకు మంచి సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని చైర్మన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు జములమ్మ, తాటికొండ కృష్ణ, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బుర్ర ముని రాముల యాదవ్, రాధాకృష్ణ, ఎల్లారెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్ నాయుడు, యుగేందర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, పిచికలపాడు సర్పంచ్ జయన్న, వినయ్ కుమార్. శివ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు కోల్పోయిన బాధితులకు మద్దతుగా ధర్నా లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**పెబ్బేరు ఏప్రిల్21 నేషనలిస్ట్ వాయిస్**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వైండింగ్ లో ఇల్లు కోల్పోయిన వారికి రెండవ రోజు మద్దతుగా దీ=ూ పార్టీ నాయకులు ధర్నా లో పాల్గొన్నారు. ఇల్లు కోల్పోయిన వారిలో దీక్ష లో శ్రీధర్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, వెంకటేష్, జి హన్మంత్ రెడ్డి, జనార్దన్ గౌడ్, శ్యామ్ లాల్, పరందములు, వెంకట్ రావు, ఖాజా మైనాద్దీన్, బత్తుల భారతి కి పూలమాల వేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులకు, ప్రభుత్వానికి ఇంతనన్న సోయి ఉందా! 42ఠీ డిగ్రీల ఎండల్లో బాధితులు ధర్నాలు చేస్తుంటే కనిసం వాళ్ల ఘోడు వినరా? అని ప్రశ్నించారు.బాధితులు మున్సిపల్ కమిషనర్ గారిని, వీ=ూ గారిని, =ఖూ గారిని, చివరకు కలెక్టర్ గారిని, మీూూ గారిని కలిసిన ఎలాంటి ప్రయోజనం లేకపోయే సరికి వారు ధర్నాకు దిగారాని, మీ అసమర్థత పాలన వల్లే, ఇలా చేయాల్సి వచ్చిందని అన్నారు.పలువురు దీ=ూ నాయకులు మాట్లాడుతూ రోడ్డు ఇరుకుగా ఉండటం తో, స్వచ్ఛందంగా వారు తమ ఇళ్లను ఇవ్వడం జరిగింది. ఇల్లు కోల్పోయి మూడు సంవత్సరాలు కావస్తున్న బాధితులకు ఎలాంటి న్యాయం చేయలేదని ప్రభుత్వం ఇచ్చే 5 లక్షలు కూడా వాళ్లకు ఇచ్చి ఆదుకోవాలని, అలాగే అసంపూర్తిగా ఉన్న దీ రోడ్డు డ్రైనేజీ ని పూర్తి చేయాలనీ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు గ్రామ పంచాయతీ నుండి అప్గ్రేడ్ చేయించి మున్సిపాలిటీ కావడం అలాగే వనపర్తి కి ధీటుగా ఫండింగ్ తెచ్చి అభివృద్ధి చేసే క్రమం లో, ఎలక్షన్ లో ప్రభుత్వం చేంజ్ అవడం జరిగింది. ఏది ఏమైనా అభివృధికి ఆటంకాలు తేకుండా పాలక వర్గం అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. కనీసం కమిషనర్ కాని, మున్సిపల్ పాలక వర్గం ఐన వాళ్ళను పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం ఇప్పటికైనా స్పందించాలని అన్నారు.

ప్రజల సౌకర్యర్థం చౌరస్తా ప్రాంతం లో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఊరు అభివృద్ధి కోసం, బాధితులు త్యాగాలు చేసారని, మీకు న్యాయం జరగక పోవడం బాధాకరం అని ఇక్కడున్నా పాలక వర్గానికి దీ=ూ పార్టీ డిమాండ్ చేస్తుంది. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు మీరే ఉన్నారు కాబట్టి బాధితుల దగ్గరకు వచ్చి వారి న్యాయ మైన కోరికలు





నెరవేర్చాలని అన్నారు. ఎవరికీ ఇల్లు కావాలనో అడిగి మా ప్రభుత్వం లో కట్టిన డబల్ రూమ్ లు ఉన్నవి, స్థలం కావాలంటే మేము చదును చేసిన ప్లాట్లే ఉన్నాయ్, అవే ఇవ్వండి. అడిగి ఇవ్వడానికి ఇంత టైం ఎందుకు అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో పట్టణ మండల అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి, కర్రెస్వామి, రాజశేఖర్ కౌన్సిలర్లు కరుణశ్రీ సాయినాథ్, శంకర్ నాయుడు, శివప్రసాద్ రెడ్డి, మన్యం, సహదేవుడు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ వీరస్వామి, పరమేష్ నాయి, ఖాదీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గ యువతకు సువర్ణ అవకాశం

## - ఫ్రీ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు ఏప్రిల్ 21 (నేషనలిస్ట్ వాయిస్)**

పాలకుర్తినియోజకవర్గంలోయువతకుఉపాధిఅవకాశాలనువిస్తరించేందుకు,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేశారు. తన సొంత నిధులతో ఉచిత కంప్యూటర్శిక్షణకార్యక్రమాన్ని ప్రారంభించి యువతలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమం భాగంగాతొర్రూరుపట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంమంగళవారంనిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణకార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత, విద్యార్థిని విద్యార్థులు హాజరై ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం ద్వారా తమ నైపుణ్యాన్నిపెంపొందించుకుంటామనీ యువతీ యువకులు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో, యువతకు కంప్యూటర్ జ్ఞానం అత్యవసరమైందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా నగరాల యువతతో సమానంగా అవకాశాలు పొందాలంటే డిజిటల్ నైపుణ్యాలు తప్పనిసరి అని వారు అన్నారు. అందుకే ప్రారంభించామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాథమికకంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ సేవలు, ఆన్లైన్ అప్లికేషన్లు, ఈ-గవర్నెన్స్ సేవలు వంటి అంశాలలో ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు.అనుభవజ్ఞులైనఇన్స్ట్రక్టర్లువిద్యార్థులకు పాఠాలు బోధించనుండగా, శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని నిర్వాహకులుతెలిపారు.కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లుఅందజేయబడతాయని, ఈ సర్టిఫికెట్లు ఉద్యోగ అవకాశాల సాధనలో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. యువత ఈఅవకాశాన్నివినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం.శ్రవణ్ కుమార్ వైస్ చైర్మన్ సోమా.రజనీ రాజశేఖర్ కౌన్సిలర్ ముద్దసాని సురేష్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సోమా రాజశేఖర్ పాల్వంచ కోటేశ్వర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్దల పరుశురాం మరియు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి ఈ నిర్ణయం యువతకు ఎంతో ఉపయోగకరమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం యువతకు కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.




# రఘునాథపల్లిలో డీసీసీబీ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా ఏప్రిల్ 21 (నేషనలిస్ట్ వాయిస్):**



రఘునాథపల్లి మండల కేంద్రంలో డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన బ్రాంచ్ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రైతులు, మహిళలకు ఆర్థికంగా బలంగా నిలబడేందుకు ఇటువంటి బ్యాంకింగ్ సేవలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. రఘునాథపల్లిలో బ్యాంకు బ్రాంచ్ ప్రారంభం కావడం సంతోషకరమని, స్థానికులకు ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ భూమిని ఆధారంగా చేసుకుని విద్యారుణాలు అందించడం అభినందనీయమని ఎంపీ అన్నారు. బంగారు రుణాల రూపంలో ఇప్పటికే రూ.541 కోట్ల వరకు సహాయం అందించడాన్ని ప్రస్తావిస్తూ, సహకార బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని చెప్పారు. బ్యాంకు సేవలను రైతులు, మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత పురోగతి సాధించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ డీసీసీబీ ఆర్థిక పరిపుష్టి కలిగిన సంస్థగా ప్రజాసేవలో, ముఖ్యంగా రైతు సేవలో ముందంజలో ఉండడం సంతోషకరమని తెలిపారు.నాబార్డ్ సహకారంతో డీసీసీబీ బ్యాంకులు మరింత బలోపేతం అవుతున్నాయని, ప్రతి మండలంలో ఇలాంటి బ్యాంకు ఉంటే ప్రజలకు మరింత సేవలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అవసరమైతే వరంగల్ డీసీసీబీ బ్రాంచ్ ల పెంపు పై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారి సహకారంతో ఆర్బీఐతో చర్చించి మరిన్ని సేవలు పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రుణాల మంజూరు విషయంలో డీసీసీబీ ప్రథమ స్థానంలో నిలుస్తోందని, రైతులు, మహిళా సంఘాలు రుణాలను క్రమం తప్పకుండా చెల్లించినప్పుడే బ్యాంకులకు మంచి పేరు వస్తుందని సూచించారు. రఘునాథపల్లి ప్రాంత రైతులు డీసీసీబీ సేవలను వినియోగించుకోవాలని, ఇన్పుట్ (కర్షన్) లోన్లు, ఎడ్యుకేషన్ లోన్లు వంటి ప్రత్యేక రుణాలు కూడా వరంగల్ డీసీసీబీ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల రుణాలు కూడా విస్తృతంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, నాబార్డ్ డిడిఎం చైతన్య రవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ ఉమారాణి స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి

## సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు

## జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా విధులు నందు ఉత్తమ ప్రతిభను కనబరిచి రివార్డులను అందుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు.అదే విధంగా పలు కేసులలో సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.వేసవి కాలం సెలవుల దృష్ట్యా దొంగతనాలు జరగకుండా గస్తీని పెంచి పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.షీ టీమ్స్,భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని ట్వలిపారు. ఈ సమావేశంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ సీఐ సర్వయ్య ,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రాము,ఏవో మంజ్యా నాయక్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగా డి రవి ప్రసాద్ నియామకం

## - సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం

## - డి రవిప్రసాద్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు

**పెబ్బేరు ఏప్రిల్21 నేషనలిస్ట్ వాయిస్**



సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇది ఒక్కరో ఇద్దరో వళ్ళ అయ్యేది కాదని ఏదైనా ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని, అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదనే చందంగా ఉంది ప్రస్తుత సమాజం. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు పుట్టుకు రావాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎక్కడ చూసినా అవినీతి, ఎటుచూసిన స్వార్ధ రాజకీయాలు కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు అబ్దుల్ రహీం వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డి రవిప్రసాద్ పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన అబ్దుల్ రహీం సార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ బాధ్యతతో సమాజ శ్రేయస్సు కోసం ముందుకు సాగుతామని చట్టాలపై అవగాహన కల్పించే క్రమంలో అడుగులు ముందుకు వేస్తామని త్వరలోనే మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మీడియాతో ఒక ప్రకటనలో అధ్యక్షులు డి రవి ప్రసాద్ అన్నారు.

# TPTF రాష్ట్ర విద్యా సదస్సు జయప్రదం చేద్దాం

**నేషనలిస్ట్ వాయిస్ నర్సింహులపేట (ఏప్రిల్ 21 )**

జడ్.పి.హెచ్.ఎస్ నరసింహుల పేట పాఠశాల యందు రాష్ట్ర విద్యా సదస్సు గోడపత్రిక మరియు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి బి రామ్మోహన్ రావు గారి చేతులమీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాఖీ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ సదస్సులో జాతీయ విద్యా విధానం సామాజిక న్యాయం వక్త ప్రొఫెసర్ హరగోపాల్ తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం వక్త ప్రొఫెసర్ కాశీం పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు వక్త శ్రీనివాస్ గారు పై అంశాల పైన ప్రసంగించనున్నారు. కావున అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని చైతన్యవంతం కావాలని కోరడం జరిగింది .మన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ రిపోర్టులోని అసంబద్ధ అంశాలను మన ప్రభుత్వం అమలుపరిచినట్లయితే విద్యారంగం ఇంకా సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కావునా దీన్ని ఇప్పుడే అడ్డుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో TPTF మండల ఆద్యక్షుడు ".క్రాంతి కుమార్ ,ప్రధాన కార్యదర్శి"ూ .శ్రీనివాస్ ఎష్ట్ర సురేష్ , వేణుగోపాల్ ,బి శ్రీనివాస్ ,మోహన్ , శేఖర్, పద్మావతి ,రాగిణి , సమ్మ రాజు ,మంగీలాల్ జయపాల్,రవికుమార్ చంద్రకళ ,రాజు పూర్ణచందర్ ,శ్రీనివాస్ రెడ్డి , మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శంకరపట్నంలో వరి కొనుగోలు కేంద్రం ఘనంగా ప్రారంభం

**శంకరపట్నం, ఏప్రిల్ 21 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

రైతులకు మేలు చేకూర్చే దిశగా శంకరపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తనుగుల ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కొనుగోలు కేంద్రం పనితీరు, రైతులకు అందించే సౌకర్యాలపై అధికారులు వివరించారు. అనంతరం మాట్లాడిన అతిథులు, రైతులు తమ పండించిన వరిని ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకారం పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ధాన్యం తూకం, నాణ్యత తనిఖీ, రికార్డుల నమోదు వంటి ప్రక్రియలు వేగవంతంగా పూర్తిచేసి, రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన అన్ని సదుపాయాలు కేంద్రంలో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలాగే, ఈ కొనుగోలు కేంద్రం ద్వారా మధ్యవర్తుల సమస్యలు గణనీయంగా తగ్గి, రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, చిన్న రైతుల సౌకర్యార్థం నలుగురు లేదా ఐదుగురు కలిసి క్లస్టర్‌గా ఏర్పడితే, వారి వద్దకే వెళ్లి ధాన్యం కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. దీంతో రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు మరింత సౌలభ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు కూడా ఈ కేంద్రం ప్రారంభంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన తొర్రూరు మున్సిపల్ పాలకవర్గం

**తొర్రూర్ ఏప్రిల్ 21 (నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బాటసారుల కు దాహార్తినితీర్చేందుకుచలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన తొర్రూర్ మున్సిపాలిటీ పాలకవర్గం. చలివేంద్రాలను పాలకుర్తి ఎమ్మెల్యేయశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ వి.శ్యాంసుందర్ కౌన్సిలర్ ముద్దసాని .సురేష్ నాయకులు బసవ బోయిన ప్రవీణ్ యాదవ్ దొంగరి శంకర్ మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకుచల్లనితాగునీరుఅందించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



# 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,151 మంది విద్యార్థులు, 2450000 పారితోషకం

- పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్న రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు
- ప్రతి విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సహాయం చేసే విధంగా తయారవ్వాలి
- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎల్లకాలం ఇటువంటి
- సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుంది.
- కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి కె ఎస్ ఎఫ్ చైర్ పర్సన్
- మానవసేవే మాధవసేవ, నేను బడిని గుడితో సమానంగా చూస్తా
- ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిందే వాళ్ల తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందే
- పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వము విద్యా,వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుంది
- విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి
- డ్రగ్స్ గంజాయి, ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- మనకోసం మనం బ్రతకడంలో గొప్పేమీ లేదు మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్నవారి కోసం బ్రతకడమే గొప్పతనం
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వాక్యాలు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మునుగోడు మండలం ఏప్రిల్ 21**

పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం(2025-2026) లో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25000, 15000, 10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేసిన మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు. మంగళవారం నల్గొండ జిల్లా మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు.పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న, 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000, 10000, 7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని, విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు చెప్పిన



మాటలకు మేము కూడా స్ఫూర్తి పొందుతున్నామని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని,విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు.2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకూరావాలని కోరారు.మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు...

**నాకంటే ఎక్కువ సమాజం కోసం పరితపిస్తుంది నా శ్రీమతి లక్ష్మి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమల మార్పులు తీసుకొస్తుంది.నాకంటే ఎక్కువగా సమాజం కోసం లక్ష్మి పరితపిస్తుందని కరోనా కాలంలో ఐదు కోట్ల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని తీర్చి చెప్పారు.నేను బడిని గుడితో సమానంగా చూసే వ్యక్తిని అని మానవసేవే మాధవ సేవకు భావించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు.. మునుగోడులో పదిమంది రాజగోపాల్ రెడ్డి తయారవ్వాలని,రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు. విద్యా వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం సహాయం చేయాలన్నారు.పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని,డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు.మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**తలంబ్రాలు- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి లక్ష్మణ్ కుమార్**

**వెల్గటూర్ ఏప్రిల్21 (నేషనలిస్ట్ వాయిస్)**

కోటిలింగాలలో శ్రీ కోటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.కోటిలింగాలలోని శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివపార్వతుల కళ్యాణానికి సోమవారం మంత్లీ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ పూజారులు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు.2027లో నిర్వహించి గోదావరి పుష్కరాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి కోటిలింగాల దేవాలయ చైర్మన్ పూదరి రమేష్,వెల్గటూర్ ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, సర్పంచులు కూస లక్ష్మణ్, జి రెడ్డి మహేందర్ రెడ్డి, ఐతే తిరుపతి, బిళ్ళకూరి తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గంద్ర ప్రతాఫ్ రావు, బందేల ఉదయ్ గౌడ్, ఎనగందుల నరేష్, ఈవో కాంత రెడ్డి, కమిటీ సభ్యులు రాపాక రాయకోటి ,గుమ్ముల వెంకటేష్,బుద్దె రవి, మార్కెట్ కమిటీ ఇన్చార్జి గొల్ల తిరుపతి, పోలోజు శ్రీనివాస్, మన్నె జితేందర్, హరీష్,జూపాక ప్రవీణ్, జనార్దన్ ,కోదురుపాక సాయి ,పోలు అనిల్, రాజశేఖర్,రఘు,నక్క పోచలు, దాసరి మల్లేష్ అర్చకులు శివ కిరణ్ శర్మ,సంజీవ్ శర్మ, నాగరాజ్ శర్మ, అన్వేష్ శర్మ, కార్తీక్ శర్మ తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ 19వ వార్షికోత్సవం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 21**

శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ 10 వ వార్షికోత్సవము సందర్భంగా సంస్థ అధినేత శ్రీమతి డాక్టర్. చలమాల హైమావతి ఖమ్మం మారెమ్మ గుడివద్ద ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో 20-04-2026 న ఘనంగా కొలహాలంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి స భాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి అధ్యక్షులు డాక్టర్. సిరికొండ వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ముందుగా సంస్థ అధినేత హైమావతి మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా హేమ స్వచ్ఛంద సంస్థ ద్వారా వేలాది మంది మహిళలకు కుట్టుమిషన్ నేర్పించి తమ కాళ్ళమీద తాము నిలబడేలా.. స్వయం ఉపాధి పథకం ద్వారా కుట్టుమిషన్లు ఇప్పించాను.. కుటుంబ సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించి ఎన్నో కుటుంబాలను నిలబెట్టాను. ఇలా నాకు నేనుగా సామాజిక భాద్యతగా వందలాది గ్రామాలలో ఇప్పటికి నిరంతరం క్రాయక్రమాలను కొనసాగిస్తున్నాను. ఇందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు..ధన్యవాదములు తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి మగవారికి " తెలుగు కీర్తి అవార్డు" ను మహిళలకు "స్టార్ మహిళా అవార్డు" లను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి పోలిశెట్టి పద్మావతి, పాలంచ రామారావు, అచ్యుత్ ప్రసంగిస్తూ. శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ" కార్యక్రమాలను.. సంస్థ అధినేత డాక్టర్. చలమాల హైమావతి సేవలను కొనియాడారు. అనంతరం చలమాల శ్రీనివాస్ గౌడ్-కావ్యకుమారి గౌడ్ ల కుమార్తే చిరంజీవి దీక్షిత గౌడ్ "అన్నప్రాసన" కార్యక్రమాన్ని, నాయనమ్మ డాక్టర్. చలమాల హైమావతి. చేతుల మీదుగా ఘనంగా జరిపించారు.








# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రధాని మోదీకి ఈమెయిల్ ద్వారా మెమోరాండం సమర్పణ

- టా ప్ర కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్

**కరీంనగర్ /హుజురాబాద్ ఏప్రిల్ 21**

**నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా ప్ర) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లు తమ నిరసన గళాన్ని వినిపించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ గౌరవ భారత ప్రధానమంత్రి గారికి ఈరోజు ఈమెయిల్ ద్వారా వినతి పత్రాన్ని (మెమోరాండం) సమర్పించారు. ఈ సందర్భంగా టా ప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ పెన్షనర్ల హక్కులను కాలరాసే విధానాలను ప్రభుత్వాలు మానుకోవాలని హెచ్చరించారు. వారి ప్రధాన డిమాండ్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలి:**

పెన్షనర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ యాక్ట్ - మార్చ్ 2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**పాత పెన్షన్ విధానమే ముద్దు:**

ప్రస్తుతం అమలులో ఉన్న సీపీఎస్ ఎన్పీఎస్ యూపీఎస్ విధానాలను రద్దు చేయాలని, సెప్టెంబర్ 2004 తర్వాత నియమింపబడి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ అందరికీ పాత పెన్షన్ విధానాన్నే వర్తింపజేయాలని స్పష్టం చేశారు.

**రాష్ట్ర ప్రభుత్వ పెండింగ్ అంశాలు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన పీఆర్సీ ని జూలై 2023 నుండి అమలు చేయాలని కోరారు. అలాగే సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం పెన్షన్ నుండి సీవీపీ తగ్గింపు కాలపరిమితిని 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాలకు కుదించాలని కోరారు.

**లేబర్ కోడ్‌ల రద్దు:**

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, తద్వారా కార్మికులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ నాయకులు, పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు మరియు పెన్షనర్లు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.









# కాలనీలో దారుణ హత్య సయ్యద్ జాబేర్ మృతి

**పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 21-నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పెద్దపల్లి పట్టణంలోని ఈద్గా కాలనీలో మంగళవారం దారుణ హత్య చోటుచేసుకుంది. సయ్యద్ జాబేర్ అనే వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో హత్యకు గురయ్యాడు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మృతుడు సయ్యద్ జాబేర్‌కు ఇద్దరు భార్యలు ఉన్నట్లు తెలిసింది. మొదటి భార్యతో కొంతకాలం క్రితమే విడాకులు తీసుకున్నాడు. ఆమెకు ఒక కొడుకు ఉన్నాడు. అనంతరం రెండవ వివాహం చేసుకున్న జాబేర్‌కు రెండవ భార్య ద్వారా ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నట్లు సమాచారం. ఇటీవలి కాలంలో రెండవ భార్యతో కుటుంబ కలహాలు తీవ్రంగా కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. తరచూ జరిగే గొడవలు పెద్దస్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు వేగవంతం చేశారు.



# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన

## గ్రామ యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్**

సిద్దిపేట నియోజకవర్గంలో ని నంగునూర్ మండలం లో ని పాలమాకుల గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు గ్రామ యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కూలీలతో మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. తరచూ నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసర్ల రాజు యాదవ్ తో పాటు అసర్ల శ్రీనివాస్, బండి శ్రీనివాస్, వర్ధలు మల్లేశం, వరదోల్ తిరుపతి, పల్లె వెంకట్, వరదోల్ సాగర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, పెర్కా నవీన్ కుమార్, ఆసర్ల ప్రశాంత్,సుంచు సతీష్, ఏటీ రంజిత్,వరదోలు రమేష్,ఏటీ బాబు, ఎండీ రియాజ్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కొనుగోళ్లల్లో జాప్యం

- లారీలు రాకపోవడంతో మండుటెండల్లో పడి గాపులు - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య

**జనగామ జిల్లా ఏప్రిల్ 21(నేషనలిస్ట్ వాయిస్):**

ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రిఅహల్య అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఐలమ్మ మార్కెట్ యార్డులోని సిపిఎం ఆధ్వర్యంలో రైతులు పండించిన మక్కలను కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారులిఅనంతరం సిపిఎం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా అహల్య పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో పాలకుర్తిలోమార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసి సుమారుగా 20 రోజులు గడుస్తున్నప్పటికీ 12,000 కింటాలు మాత్రమే కాంటా పెట్టారని వాటిని గోదాంకు తరలించడం లారీలు రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తెచ్చి రోజులు గడుస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. రాత్రి వేళల్లో పందుల బెడద, పగలు కోతుల బెడదతో రైతులు పడిగాపులు పడుతున్నారని మండలంలో సుమారుగా రైతులు 9000 ఎకరాలు సాగు చేసి రెండు లక్షల 69,500 కింటాలు మక్కాలు పంట సాగు చేశారని మండల కేంద్రంలో పాలకుర్తిలో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం వల్ల కొడకాండ్ల, దేవర్పుల మండలాల నుండి రైతులు మొక్కలు అమ్ముకోవడానికి పాలకుర్తి కి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు, మార్కెట్లోకి తరలించిన దాన్యం కాంట్రా కాక లారీ లేక రోజులు ఎదురు చూసి బయటికి తీసుకెళ్లి ప్రైవేటు వ్యాపారస్తులకు 1800 1900 రూపాయలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోయారని తెలిపారు, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 2400 రూపాయలు అందే విధంగా చూడాలని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఐకెపి కేంద్రాలను మండలంలోని అన్ని గ్రామాలలో ప్రారంభించాలని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులు వెంటనే చొరవ



తీసుకొని మొక్కజొన్న కేంద్రాలను మండలంలోని అదనంగా రెండు మూడు కేంద్రాలను ఏర్పాటు చేసి పాలకుర్తి సెంటర్ ను కొనుగోలు వేగవంతం చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారులిఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, వివిధ గ్రామాల నాయకులు పనికర భాస్కర్, చిక్కుడు వెంకన్న, కాకర్ల రమేష్, యాకయ్య, కె చిన్న సోమయ్య, ఎం కన్నా, బి వెంకన్న, జి సోమ నరసయ్య, జి మాధవి, కే ఎల్లమ్మ, తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# చలివేంద్రాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

అధికారులు నిత్యం చలివేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలి

ప్రతి కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండాలి

మరిన్ని చలివేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి

కార్పొరేషన్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

అమృత్ పథకం నిధులతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

కొత్తగూడెం నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు సిఫారసు చేస్తామని, కార్పొరేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో తాగునీటి సరఫరా, చలివేంద్రాల నిర్వహణపై మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిత్యం అందుబాటులో ఉంచాలని, నీటిని అందించే వర్కర్లు చలివేంద్రాల వద్దే ఉండి సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలోని 11 ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రజల అవసరాల దృష్ట్యా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో అమృత్ స్కీం కింద మంజూరైన నిధులతో పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి చుక్క నీరు సద్వినియోగం అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# అంగరంగ వైభవంగా పార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణం

## - కోటిలింగాలలో ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక పూజలు

**వెల్గటూర్ ఏప్రిల్21 (నేషనలిస్ట్ వాయిస్)**

వెల్గటూర్ మండలం కోటిలింగాల పార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణం లో పాల్గొన్న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ. తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించిన ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ కోటిలింగాల ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై పెద్దపల్లి పార్లమెంట్లో ప్రస్తావించడం జరిగింది. కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తా. శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా,ఆలయాన్ని అప్ గ్రేడ్ చేసి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా అని వాన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి కోటిలింగాల దేవాలయ చైర్మన్ పూదరి రమేష్,వెల్గటూర్ ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, సర్పంచులు కూస లక్ష్మణ్, జి రెడ్డి మహేందర్ రెడ్డి, ఐతే తిరుపతి, బిళ్ళకూరి తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గండ్ర ప్రతాఫ్ రావు, బందేల ఉదయ్ గౌడ్, ఎనగందుల నరేష్, ఈవో కాంత రెడ్డి, కమిటీ సభ్యులు రాపాక రాయకోటి ,గుమ్ముల వెంకటేష్,బుద్దె రవి, మార్కెట్ కమిటీ ఇన్చార్జి గొల్ల తిరుపతి, పోలోజు శ్రీనివాస్, మన్నె జితేందర్, హరీష్,జూపాక ప్రవీణ్, జనార్దన్ ,కోదురుపాక సాయి ,పోలు అనిల్, రాజశేఖర్,రఘు,నక్క పోచలు, దాసరి మల్లేష్ అర్చకులు శివ కిరణ్ శర్మ,సంజీవ్ శర్మ, నాగరాజ్ శర్మ, అన్వేష్ శర్మ, కార్తీక్ శర్మ, శంకరయ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.





# కనీస వేతన సవరణ కార్మిక చట్టాల అమలు కోసం పోరాడుదాం

**- ఏప్రిల్ 21 అఖిల భారత కార్మిక డిమాండ్స్ డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు నిరసన కార్యక్రమం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

అఖిలభారత కార్మిక డిమాండ్స్ డే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు పాల్వంచ నటరాజ్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం లిఏరియా కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కనీస వేతన సవరణ కార్మిక చట్టాల అమలు కోసం సాగుతున్న కార్మిక ఉద్యమాలకు సంఘీభావం తెలపాలని వారన్నారు. బీహార్ హర్యానా గుజరాత్ ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ లాంటి రాష్ట్రాలలో కార్మికుల ఉద్యమాలు ఉవ్వెత్తున లేస్తున్నాయని వారి హక్కుల కోసం పోరాడుతున్నారని అంతేకాకుండా హర్యానా గురుగ్రం మానేశారు వేల సంఖ్యలో కార్మికులు కనీసం వేతనం పెంపుదలకై కార్మిక చట్టాలు అమలు కోసం వీధిలోకి వచ్చి పోరాడుతున్నారని వారన్నారు. వీరి మద్దతుగా నిలిచిన కార్మిక సంఘ నాయకులపై కేసులు పెట్టడం నిర్బంధించడం నోటీసులు ఇవ్వడం లాంటివి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది తక్షణమే మానుకోవాలని వారన్నారు. నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి పాత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వారు అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అంతర్వేమిటో ఇప్పటికే కార్మిక వర్గానికి అర్థమై ఉవ్వెత్తిన పోరాటాలు నిర్వహిస్తున్నారని ఈ రాష్ట్రంలో కూడా నాలుగు లేబర్ కోడులను అమలు చేయకుండా తీర్మానం చేయాలని ఈ డిమాండ్స్ ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఏరియా కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కే మల్లేష్, రాజేష్, గోపి, వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రీరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సుల్తానాబాద్ లో 12 కోట్లతో నిర్మించే మినీ ట్యాంక్ బండ్ కు శంకుస్థాపన

**- త్వరలోనే మున్సిపాలిటీ, ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లకు భవనాల నిర్మాణం**

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సుల్తానాబాద్ ఏప్రిల్-21 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా నిర్మించేందుకు పన్నెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టే పనులకు చెరువు వద్ద మంగళవారం సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న చెరువు అభివృద్ధి వల్ల సుల్తానాబాద్ తో పాటు పలు గ్రామాల పంట పొలాలకు ఆయకట్టు స్థిరీకరణ పెరుగుతుందన్నారు. అలాగే కట్ట అభివృద్ధితో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకుగాను టూరిజం శాఖతో మరో రెండు కోట్ల నిధులను మంజూరీ చేయిస్తానన్నారు. ఇప్పటికే పట్టణంలో ప్రధాన రోడ్లను వెడల్పు చేసి సిసి రోడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పూసాల రోడ్డు సెంట్రల్ లైటింగ్ వలె అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు వెడల్పు చేసి ఆధునికరించి ఏర్పాటు చేసిన సెంట్రింగ్ లైటింగ్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్టు చెప్పారు. ప్రధాన రోడ్ల నుండి మార్కండేయ కాలనీ, శ్రీ రాములపల్లి గ్రామాలకు రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. అమృత్ స్కీం కింద రక్షిత మంచినీటి సదుపాయాన్ని విస్తరించి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఇందుకు సంబంధించిన పనులు ప్రగతి దశలో ఉన్నాయని తెలిపారు. అలాగే సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆఫీసుకు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు కొత్త భవనాలు నిర్మిస్తామని చెప్పారు. తాను పుట్టింది శివ పల్లి గ్రామంలో అయినప్పటికీ పెరిగింది మాత్రం సుల్తానాబాద్ లో అన్నారు. అందుకే పట్టణ పై తనకు మమకారం ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇలాంటి అభివృద్ధి, సంక్షేమం జరగన్నప్పటికీ మౌనంగా ఉన్నారని, తమ హయాంలో కూడా ఇలా మౌనంగా ఉండకూడదన్నారు.ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా కార్యరూపంలోకి తీసుకు వస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి హామీలు తీర్చి ఓట్లు





అడుగుతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,పట్టణ కౌన్సిలర్ లు,తహసిల్దార్, బషీరుద్దీన్ మున్సిపల్ కమిషనర్, తిప్పరాజు, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ, డిఈఈ, ఏఈ, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మండా రేణుకకు సన్మానం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 21.**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ కాకతీయనగర్ కాలనీకి చెందిన మండ రేణుక గౌడ్ ను బీసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నియామకం అయినట్లు వారు తెలిపారు.విషయం తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వార్డు సభ్యులు శాలువాతో రేణుకను ఘనంగా సన్మానించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘ బలోపేతం కోసం కృషి చెయ్యాలని,మునుముందు మరిన్ని పదవులు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యురాలు బానోత్ సునీత,బానోత్ అజయ్,ప్రమోద్ రెడ్డి,ఆకునూరు సూర్యనారాయణ, నందిపాటి బవాణి,కాసం రామాదేవి, కాసం ఉప్పల్ రెడ్డి,తుపాకుల సతీష్,కంచర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సమీకృత మార్కెట్ దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక జిల్లా అదనం కలెక్టర్ కిమ్యా నాయక్!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పట్టణంలోని నూతన సమీకృత మార్కెట్ లో గల 32 దుకాణాలు,ఒక సూపర్ మార్కెట్, ఒక బాంక్వ్యాట్ హాల్ ను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించి, దుకాణాలను కేటాయించినట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ వెల్లడించారు. మంగళవారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లోని దుకాణాల కేటాయింపు కోసం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 32 దుకాణాలు, ఒక సూపర్ మార్కెట్, ఒక బాంక్వ్యాట్ హాల్ కోసం 318 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావ్ , డి ఎం స్వరణ్ సింగ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజానాయకుడు ఎడవల్లి కృష్ణ పెళ్లి రోజు సందర్భంగా పలువురికి భోజనాలు పంపిణీ

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య**

**అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి రావాలని కోరుకుంటూ ఘనంగా పెళ్లి రోజు వేడుకలు నిర్వహించిన జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గులాం మతీన్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక రైల్వే స్టేషన్ నందు ప్రజా నాయకుడు జనహృదయ నేత ఎడవల్లి కృష్ణ సుశీల పెళ్లి రోజు సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గులాం మతీన్ ఆధ్వర్యంలో పలువురికి భోజనం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో శాంతయ్య మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నంబర్ రాజకీయ వేత్త నీతి నిజాయితీ పరుడు సేవతత్పరుడు స్నేహశీలి మృదు స్వభావి ఎడవల్లి కృష్ణ సుశీల దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి అమెరికా పర్యటనలో ఉన్న ఎడవల్లి కృష్ణ విజయవంతంగా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి రావాలని ఇలాంటి పెళ్ళి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుతున్నాం అని తెలియజేశారు ఈ కార్యక్రమములలో కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మలోత్ లక్ష్మణ్,యూత్ నాయకులు ఫరీద్,లక్ష్మీదేవిపల్లి మండల బిసి నాయకులు వెలిశాల రమేష్ ,గడ్డిగుట్ట నరేష్,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు

**పాలకుడే ఇంజనీరుగా మారడంతో లక్షల కోట్ల రూపాయలు వృధా అయ్యాయి**

**రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలి**

**మునుగోడు నియోజకవర్గంలో ప్రాజెక్టుల పనుల పై తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశంలో**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మునుగోడు ఏప్రిల్ 21**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల వనరులు వాటి ఉపయోగం బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు నూతన ఆయకట్టు ఏర్పాటు,శివన్న గూడెం రిజర్వాయర్ లోకి నీటిని తరలించే ఏదుల సొరంగ మార్గ పనులు, అప్రోచ్ కెనాల్స్, వాటికి సంబంధించిన భూసేకరణ పనులకు సంబంధించిన విషయాలపై నల్గొండ జిల్లా మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీరింగ్ ఫోరం సభ్యులు, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ప్రాంతంగా ఉన్న మునుగోడు నియోజకవర్గం లో నీటిపారుదల వ్యవస్థ శాస్త్రీయంగా నిర్మాణం జరగలేదని 10 సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు, శివన్న గూడెం రిజర్వాయర్ పనులు ఇంకా పూర్తి కాలేదని దానికంటే ముందు లక్ష కోట్ల రూపాయలతో ప్రారంభించిన కాలేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయి కూలిపోవడం కూడా జరిగిందన్నారు.నీళ్లు ఇచ్చే సోర్స్ లేకుండానే, భూ సేకరణ జరగకుండానే శివన్నగూడెం రిజర్వాయర్కు టెండర్లు ఎస్టిమేషన్ వేయడం,టెండర్లు పిలవడం,కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టడం చకచకా జరిగాయని ఏ ప్రాజెక్టు కైనా 75% నుండి 80% వరకు భూసేకరణ పనులు పూర్తయిన తర్వాతనే ఇవన్నీ జరగాల్సి ఉండగా కేవలం కాంట్రాక్టర్ల కోసం పాలకుల కమిషన్ల కోసం అధిక వడ్డీకి 5000 కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చి ఇక్కడ నీటిపారుదల ప్రాజెక్టులకు మొదలుపెట్టారన్నారు. దశలవారీగా ప్రణాళిక బద్ధంగా ఖర్చు చేయాల్సిన ప్రాజెక్టును ప్రణాళికలు లేకుండా నిర్మించడం వల్ల అప్పులు అయ్యాయి తప్ప అవి ఉపయోగంలోకి రాలేదు అన్నారు.గత పాలనలో రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి పాలకుడే ఇంజనీరుగా మారి ప్రాజెక్టులు కట్టడం వల్ల




లక్షల కోట్ల రూపాయల అప్పులు అయ్యాయన్నారు.2014 లోనే 90 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెళ్ళిన ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్ల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని కిస్టాపురం వరకు ప్రధాన ఎడమ కాలువను విస్తరించడానికి భూ సేకరణ పనులను,కాలువల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపతకన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. శివన్నగూడెం రిజర్వాయర్ లోకి నీటిని తరలించే ప్రధాన సోర్సు ఏదుల నుండి ట న్నేల్ పనులను అప్రోచ్ కెనాల్స్ వాటి భూ సేకరణను మొదటి ప్రాధాన్యత పనులుగా యుద్ధ ప్రాతిఫదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్ల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని గ్రామాలకు సాగునీటి కల్పన తోపాటు,గూడెం రిజర్వాయర్లోకి నీటిని తీసుకొచ్చే మార్గాలను శివన్నగూడెం రిజర్వాయర్ నుండి వివిధ మండలాలకు వెళ్లే అప్రోచ్ కెనాల్స్ ను వాటి భూ సేకరణ పనుల విషయంలో నిధులకు సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడి నేను తీసుకొస్తానని త్వరితగతిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులదని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీరింగ్ ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి,సత్తిరెడ్డి. ఉమ్మడి నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ లు రాములు, మనోహర్, లక్ష్మణ్ లు, డి ఈ లు ఏఈలు, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 21.**

శ్రీ చైతన్య ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటి గోల్డ్ మెడల్స్,మెరిట్ సర్టిఫికెట్లు పొందారని ప్రిన్సిపాల్ మదార్ తెలియజేశారు.ప్రతి ఏటా నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లో రెండవ లెవెల్ లో జరిగిన పరీక్షల్లో 240 మంది విద్యార్థులు ఎంపికై బహుమతులు సాధించారన్నారు. గ్రాండ్ ప్రైజ్ గా ల్యాప్ టాప్ ను ఫర్హానా 5వ తరగతి,మొదటి బహుమతిగా లెనోవో ట్యాబ్ ను రిజ్వాన్ 8వ తరగతి,రెండో బహుమతిగా స్మార్ట్ వాచ్ లు గౌతం కృష్ణ 6వ తరగతి,లాస్య ప్రియ 5వ తరగతి విద్యార్థులు,మూడో బహుమతిగా రెడ్ బోల్ట్ బ్యాగులు మనుశ్రీ 9వ తరగతి,మీనాక్షి మూడవ తరగతి విద్యార్థులు,నాలుగో బహుమతిగా స్పోర్ట్స్ వాచ్ తన్వీర్ సుమయ 7వ తరగతి,వర్షిణి 4వ తరగతి, శ్రీహర్ష 10వ తరగతి విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు.గెలుపొందిన విద్యార్థులను, సిబ్బందిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్ లు ప్రత్యేకంగా అభినందించారు.స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి, గౌతమి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,అసోసియేట్ డీన్ పృధ్వి రాజ్,ప్రైమరీ ఇన్చార్జి ప్రవల్లిక,ఒలంపియాడ్ ఇన్చార్జి కళ్యాణి,కుమారస్వామి,ఏవో సుధాకర్, పీఈటీలు యాకయ్య,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# కామారం తండాలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఏప్రిల్ 21**

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం కేంద్రంలోని కామారం తండాలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో గ్రామ గ్రామాన వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేంద్రంలోని ధాన్యాన్ని, రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. కానీ దళారులను నమ్మి వారికి ధాన్యాన్ని అమ్మ వద్దని మద్దతు ధర పొందాలంటే వరి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ ఉపసర్పంచ్ విజయ, సెక్రెటరీ స్వర్ణలత, సి ఓ బానోత్ రమేష్, పాలకవర్గ సభ్యులు మోహన్ సుభాష్ చంద్ర సెంట్రల్ ఇంచార్జ్ భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు



# బీసీ సంక్షేమ శాఖలో రెగ్యులర్ ఏ బి సి డబ్ల్యు ఓ ని నియమించాలి

### ఒక్క అధికారికి ఇన్ని బాధ్యతలా
### నిబంధనలకు నీళ్లు పర్యవేక్షణ శూన్యం
### కలెక్టర్ సార్ స్పందించండి
### డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ తేజ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

జిల్లాలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులతో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ మాట్లాడుతూ.బీసీ సంక్షేమ శాఖలో రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ని నియమించాలన్నారు. సంక్షేమ హాస్టల్లో రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ లేకపోవడం వలన పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. ప్రస్తుతం ఎఫ్ఏసి ఏబిసిడబ్ల్యుఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి భద్రాచలం పట్టణంలోని ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వార్డెన్ జిల్లాలోని హాస్టల్స్ రెగ్యులర్ విసిటింగ్, విద్యార్థులతో మాట్లాడడం పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. మణుగూరు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట ఏజెన్సీ మండలాల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో మెనూ అందక, అధికారుల పర్యవేక్షణ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండు హాస్టళ్లకు హెచ్ డబ్ల్యు ఓ గా విధులు నిర్వహిస్తున్న అధికారికి ఏబిసిడబ్ల్యూఓ గా బాధ్యతలు ఇవ్వడం అంటే ఏ జీవో ప్రకారం అడ్మినిస్ట్రేషన్ డ్యూటీ చేస్తున్నారో తేల్చాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. పినపాక ఎస్టీ వెల్ఫేర్ సంబంధించిన ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ కి మణుగూరు బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ అధికారులు తన ఇష్టానుసారంగా అప్పగించారన్నారు. బీసీ సంక్షేమ శాఖలో అనేక గందరగోల పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వార్డెన్స్ డ్యూటీ టైమింగ్స్ ప్రకారం ఉండడం లేదన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ కమిషన్ కి రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ను నియమించాలని లేఖ రాశామన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ గారు జోక్యం చేసుకుని రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ను నియమించాలన్నారు. విప్లవాభినందనలతో డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ తేజ్
9573375531




# పర్యాటక కేంద్రము అభివృద్ధి దిశగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయము

**నెక్కొండ 21 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు పర్యాటక శాఖ అధికారులు మంగళవారం రోజు సందర్శించారు. సామాజిక కార్యకర్త రమేష్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలయాన్ని పరిశీలించిన అధికారులు, ఇది అత్యంత పురాతనమైన పవిత్ర క్షేత్రమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ దేవస్థానమును ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఆలయ పరిసరాల్లో మౌలిక వసతులు కల్పించి, భక్తులకు అనుకూలంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త రమేష్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా జరిగే సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు ఐదు నుండి ఆరు లక్షల మంది భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. అయితే, ఆలయంలో తగిన వసతులు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం ఈ ఆలయాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసి, భక్తుల భద్రతతో పాటు కనీస సౌకర్యాలను కల్పించాలని ఆయన కోరారు. ఈ దేవస్థానం భవిష్యత్తులో మినీ భద్రాచలముగా పరిణమించే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ, పంచాయతీ కార్యదర్శి పెంటయ్య, కారోబార్ పాషా, మాజీ సర్పంచ్ వెంకన్న, బానోతు యాకు, శీను, గుగులోతు రాములు, గ్రామ ప్రజలు, ఆంజనేయ స్వామి మాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# కోటగడ్డ అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 21.**

బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1లో మంగళవారం సాముహిక అక్షరాభ్యాసం కార్యక్రమం సర్పంచ్ కాయం వరలక్ష్మి చెతులమీదుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుస్తకాలు,పలకలు, పెన్నులు, పెన్సిల్ లు ఉంచి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేయడం వల్ల తల్లిదండ్రులు భారీగా వచ్చారు.ఉప సర్పంచ్ శ్రీనివాస్,అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి,అంగన్వాడీ టీచర్లు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# తిపాయిపల్లి గ్రామంలో ఉపాధి పని కూలీల సమస్యలను తెలుసుకున్న జిల్లా కార్యదర్శి

**పెబ్బేరు, ఏప్రిల్21 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు మండలం, తిపాయిపల్లి ఉపాధి పనిప్రదేశాన్ని జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు బోరెల్లి బాను సందర్శించి, కూలీల సమస్యలను తెలుసుకుని, నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి తట్ట బుట్ట గంపలతో చేరుకుని, మూడు నెలల నుంచి పనిచేసిన కూలి డబ్బులు ఇప్పటికి ఇవ్వలేదు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఈసీలకు తదితర ఈజీఎస్ సిబ్బందికి పెండింగ్ లో పెట్టిన మూడు నెలల వేతనాలు ఇవ్వాలని, కంటి ఫోటోను రద్దు చేయాలని, గ్రామంలో నుంచి పని ప్రదేశానికి ఆటో సౌకర్యం కల్పించాలని, ా=ూ ప్యాకెట్లు అందజేయాలని, మరియు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధిలో కూలి రేట్లు 300 నుంచి 800 రూపాయలకు పెంచాలని, వ్యవసాయంలో పని దినాలు పడిపోయిన మూలంగా కూలీలలకు వ్యవసాయంలో పనులు దొరకడం లేదు కాబట్టి వంద రోజుల నుంచి 200 రోజులు పని దినాలు కల్పించాలని కూలీలతో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం గ్రామ పంచాయితీ సర్పంచ్ రాములు యాదవ్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ ధర్నాలో పాల్గొన్నవారు : కురువ గోవిందమ్మ, హోటల్ గోవిందమ్మ, మద్దమ్మ, మసమ్మ, పెద్ద కిష్టన్న, గొల్ల లక్ష్మి, మన్యం, బాలకిష్టమ్మా, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.




# కొదురుపాకలో ఉచిత వైద్య శిబిరం

**సుల్తానాబాద్ ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొదురుపాక గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఉత్తమ కుమారి, ఉప సర్పంచ్ కోదాటి తిరుపతిరావు పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్యులు పలు రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, చక్కెర వంటి పరీక్షలు నిర్వహించడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు పొందారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉత్తమ కుమారి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని, అదే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ కోదాటి తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు.శిబిరంలో డాక్టర్ నాగరాజు, గుర్రపు కిరణ్ తదితర వైద్యులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు..






# శ్రీ రాముడిపై ప్రకాష్ రాజ్ అనుచిత వ్యాఖ్యలపై ఖండన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 21.**

నటుడు ప్రకాష్ రాజ్ రామాయణాన్ని వక్రీకరిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి.శ్రీ రాముడు ఉత్తర భారతీయుడని,రావణుడు దక్షిణ గిరిజన తెగకు చెందినవాడని, పండ్ల దొంగతనం వల్లే యుద్ధం జరిగిందన్నట్లు ఆయన చేసిన వ్యాఖ్యలపై బయ్యారం కోదండరామలయ కమిటీ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు స్పందిస్తూ రాముడిపై విషం చిమ్మేవారు కాలగర్భంలో కలిసిపోతారని,అజ్ఞానంతో మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు.ఈ క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆయనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.కోట్ల మంది ఆరాధ్య దైవమైన రాముడిని కించపరచడంపై భక్తులను ఆగ్రహనికి గురి చేసిందన్నారు.ఈ సందర్భంగా పెద్దినేని వెంకటేశ్వరావు మాట్లాడుతూ శ్రీరాముడు కేవలం హిందువుల దైవం మాత్రమే కాదు,ఆయన ధర్మానికి ప్రతిరూపం.రాముడిని తక్కువ చేయాలని చూడటం ధైర్యం కాదు అది అహంకారం,పతనం నుండి పుట్టిన అజ్ఞానం.రామ నామాన్ని ఎగతాళి చేసేవారు తమను తాము గాయపరుచుకుంటారు తప్ప,ధర్మాన్ని ఏమీ చేయలేరు.చరిత్రలో అధర్మం వైపు నిలిచిన వారు ఎలా కాలగర్భంలో కలిసిపోయారో రాముడిపై విషం చిమ్మే వారి గమ్యం కూడా అలాగే ఉంటుంది అంటూ పెద్దినేని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దూదిపాళ్ళ రాజేష్, పాండవుల లింగయ్య, తగిర వెంకటరెడ్డి,బయ్యా మహేష్,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేటలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 21.**

సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తపేటలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు తినిపించుకొని చంద్రబాబు కీ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు మాట్లాడుతు ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వం,అపారమైన దూరదృష్టి సీఎం చంద్రబాబు ప్రత్యేకత అని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకుడు ఆయన అని అభివర్ణించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలా అండగా నిలిచే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబు సొంతమన్నారు. సాంకేతికత, పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకుడిగా ఆయన నిలుస్తున్నారని మండల కార్యదర్శి శ్రీహరి అన్నారు.సీఎం చంద్రబాబు ఆయురారోగ్యాలతోపాటు దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని ఉపసర్పంచ్ రావి విరభద్రరావు అన్నారు.ఈ వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు,సుధాకర్, పవన్,ప్రవీణ్,సూర్యం, రాజు,వీరేంకులు,రాంబాబు, పిచ్చేశ్వరావు,లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



# స్తంభంపల్లి బాలుర గురుకులంలో ఉత్సాహంగా 'ప్రజాపాలన' పోటీలు

**వెల్గటూర్ ఏప్రిల్ 22( నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలోని ఎంజేపీటీ బీసీ డబ్ల్యూఆర్ఎస్ (మహాత్మా జ్యోతిబాపూలే) బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.ష్ట్రవిఅ ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటలు, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించగా.. వారు చురుగ్గా పాల్గొని తమ అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హరిత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారి ప్రతిభను సానబెట్టేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాఠశాలలో ఇటువంటి విద్యాపరమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేసి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రహీం, డీడబ్ల్యూ దివ్య, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సీతమ్మ సాగర్ కరకట్టలో భూములు కోల్పోయిన రైతులకు ఏజెన్సీలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన గిరిజనేతరులకు నష్టపరిహారం ఇవ్వాలని ఏ చట్టంలో ఉన్నది....?

- పాయం దొర రెవెన్యూ అధికారులకు సూటి ప్రశ్న....?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

చర్ల మండలం సోమవారం నాడు బస్టాండ్ సెంటర్ తుడుం దెబ్బ ఆఫీసులో సీనియర్ ఆదివాసి నాయకులు వాసశీ ముసలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ దుమ్ముగూడెం సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మించుటకు భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చుటకు ప్రభుత్వం కొంత బడ్జెట్ ను కేటాయించిందని . ఏజెన్సీ ప్రాంతం అని అధికారులకు తెలిసిన కూడా కరకట్ట ముసుగులో ప్రభుత్వ భూములకు పోరంబోకు భూములకు కాలువలకు ఇసుక మేటలకు దుబాయ్ లైనులకు గిరిజనేతరుల ఆధీనంలో ఇల్ ఈగలుగా ఉన్న భూములకు సైతం. చర్ల దుమ్ముగూడెం మండలాల్లో నష్టపరిహారం ఇచ్చుటకు ప్రతిపాదనలు ఏ చట్టం ప్రకారంగా అర్హులని ప్రభుత్వానికి పంపించినారని రెవెన్యూ అధికారులను సూటిగా ప్రశ్నించారు.. చర్ల మండలంలో గతంలో పని చేసిన తాసిల్దారు గోదావరి పరివాహక ప్రాంతాలైన జిపి పల్లి వీరాపురం చింతకుంట మొగలపల్లి. కొత్తపల్లి రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూములను మొత్తం రెవెన్యూ అధికారులు సర్వే చేసి బోర్లు ఏర్పాటు చేశారని అలాంటి ప్రభుత్వ భూములకు గిరినేతర రైతులకూ .నష్ట పరిహారం ఇచ్చుటకు ప్రతిపాఝ న పంపడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. షెడ్యూల్ ఏరియా 1/59,, 1/70. పంచాయతి రాజ్ పార్లమెంటు చట్టం. పీసా. లాంటి చట్టాలు




రెవెన్యూ అధికారులకు కనబడటం లేదా .సబ్ కలెక్టర్ ను మరియు జిల్లా కలెక్టర్ ను తప్పుదోవ పట్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరిపించుటకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని. గతంలో రెండు దాప్పాలుగా జరిగిన నష్టపరిహారం లో కూడా అనేక అక్రమాలకు మరియు ప్రభుత్వ భూములకు సైతం గిరిజనేతరులకు ముట్ట చెప్పారని ఆరోపించారు ఈ యొక్క కార్యక్రమంలో పూనెం వరప్రసాద్. కలం శ్రీనివాస్. మడప అనిల్ కుమార్. ఇర్ప ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షురాలిని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 21.**

మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమమురళీనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ దంపతులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్,డిసిసి కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,గార్ల సోసైటీ మాజీ చైర్మన్ దుర్గాప్రసాద్, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ తదితరులు ఉన్నారు.



## కష్టసమయంలో తోడుగా మడుపు వేణుగోపాలరావు

- ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత

**ఇబ్రహీంపట్నం, 21 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని సీతారంపేట్‌కు చెందిన ఆటో యూనియన్ అసోసియేషన్ సభ్యుడు అనిల్ తల్లి స్వర్గస్తులైన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి చేయూతగా నవ్య ఫౌండేషన్ కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.సహచరుడి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం మానవత్వానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని ఆటో యూనియన్ సభ్యులు మడుపు వేణుగోపాల్ ని కొనియాడారు. ఈ సందర్భంగా మడుపు వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు సమాజానికి ముఖ్యమైన సేవ అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ కష్టపడి జీవనోపాధి సాగిస్తున్న డ్రైవర్లు పరస్పరం సహకారం, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి కష్టసమయంలోనైనా ఒకరికొకరు తోడుగా నిలిస్తే సమస్యలను సులభంగా ఎదుర్కొనవచ్చని తెలిపారు. డ్రైవర్లు తమ ఆరోగ్యం, భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెలమోని రవీందర్, టీ యూ డబ్ల్యూ జె ( హెచ్–143) యూనియన్ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ పల్లపు విజయ్, ఆటో యూనియన్ సభ్యులు ప్రదీప్ రెడ్డి, భాస్కర్, సురేష్, సుధాకర్, తుకారం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## రూ. 4.61 కోట్ల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం ఆగదు: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజూరాబాద్ సిటీ సెంట్రల్ లో 461 మంది లబ్ధిదారులకు రూ. 4,61,53,473 విలువైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి: పేదల సంక్షేమ పథకాల పేర్లు మార్చినా పర్లేదు కానీ, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయవద్దని ఎమ్మెల్యే సూచించారు. అలాగే హామీ ఇచ్చిన విధంగా లబ్ధిదారులకు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాల కొనసాగింపు: గత ప్రభుత్వ హయాంలో అందించిన న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు వంటి పథకాలు పేదలకు ఎంతో మేలు చేశాయని, వాటిని కొనసాగించాలని కోరారు.డంపింగ్ యార్డ్ పై పోరాటం: ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణానికి ముప్పుగా మారే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు భారీ సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బోగడగూడలో కనక వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క దంపతులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 21 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

సిర్పూర్ (యు) మండలం పుల్లారా గ్రామపంచాయతీ పరిధిలోని బోగడగూడ గ్రామంలో నిర్వహించిన కనక వారి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సోమవారం రాత్రి కొమరం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క– భుజంగరావు దంపతులు హాజరయ్యారు.వివాహ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన వధూవరులు శ్రీరాంసంధ్యరాణిని ఆశీర్వదించిన సుగుణక్క దంపతులు వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





## నూతన సమీకృత మార్కెట్ దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక!! జిల్లా అదనపుకలెక్టర్ కిమ్యా నాయక్!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పట్టణంలోని నూతన సమీకృత మార్కెట్ లో గల 32 దుకాణాలు,ఒక సూపర్ మార్కెట్, ఒక బాంక్వ్యాట్ హాల్ ను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించి, దుకాణాలను కేటాయించినట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ వెల్లడించారు. మంగళవారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లోని దుకాణాల కేటాయింపు కోసం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 32 దుకాణాలు, ఒక సూపర్ మార్కెట్, ఒక బాంక్వ్యాట్ హాల్ కోసం 318 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావ్ , డి ఎం స్వరణ్ సింగ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.




## ఆత్యాధునిక సదుపాయాలతో యాదాద్రి హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం

నాణ్యమైన వైద్య సేవలకు దిక్సూచిగా యాదాద్రి హాస్పిటల్ కావాలి.

మాజీ మేయర్ అమర్ సింగ్

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఏప్రిల్ 21**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్‌లో సంపూర్ణ హోటల్ సమీపంలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటైన యాదాద్రి హాస్పిటల్ మంగళవారం నాడు ఘనంగాప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ హాజరై, హాస్పిటల్ యజమాని శ్రీ భవ్య తేజ రెడ్డి ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన మరియు అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని తెలిపారు అదేవిధంగా పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ కాంగ్రెస్ నాయకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే హాస్పిటల్ బృందం సేవాభావంతో పనిచేసి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ హాస్పిటల్ ప్రాంత ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, విశ్వసనీయ వైద్య సేవల కేంద్రంగా నిలువనుందని యాదాద్రి హాస్పిటల్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





## తోమాలపల్లి ప్రీమియర్ లీగ్-8 విజేతలకు బహుమతులు ప్రదానం

**పెబ్బేరు, ఏప్రిల్ 21 నేషనలిస్ట్ వాయిస్**



పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి ప్రీమియర్ లీగ్ 8 లో ఆటో ఫైటర్స్ జట్టు విజేత గా నిలిచింది. గ్రామంలో వేసవికాలం క్రీడల సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిఎల్ 8 లో 7 జట్లు పాల్గొన్నాయి. ఆరు రోజుల పాటు క్రీడలు రసవతరంగా జరిగాయి. మంగళవారం రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఆటో ఫైటర్స్, పవర్ ఈటర్స్ మధ్య రసవత్తరంగా జరిగిన ఫైనల్ పోరులో ఆటో ఫైటర్స్ విజేతగా నిలిచింది. మొదటి ప్రైజ్ 25,000/– వేలు నగదు విజేత ఆటో ఫైటర్స్ కు దాతలు ఫోటో స్టూడియో మహేష్, బుల్లెట్ శివ అందించగా, రెండవ ప్రైజ్ 15,000/– పవర్ హిటర్స్ కు దాత కృపాకర్ రెడ్డి, మూడవ ప్రైస్ 10,000/– రూపాయలు 11చీతస్ కు దాత ఉమేష్ గౌడులు అందించారు. నగదుతో పాటు షిల్డ్స్ అందజేశారు. గ్రామ సర్పంచ్ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, గ్రామస్తులు రంగన్న, కృపాకర్ రెడ్డి, శ్రీనివాస్, శివ, గ్రామ పెద్దల చేతుల మీదుగా క్రికెట్ టీం విజేతలకు నగదు సీల్డ్ లను పంపిణీ చేశారు.

## శ్రీనగర్ పంచాయతీ అనుమతులు లేవు అంతా నా ఇష్టం అంటున్న శివ....?

సరైన పత్రాలు లేకుండా ఏజెన్సీలో బహుళ అంతస్తులు

కడుతున్న పట్టించుకోని శ్రీనగర్ పంచాయతీ సెక్రెటరీ

రాజకీయ అండ దండాలతో ఆగని శివ

అనుమతులు లేకుండా కట్టే బిల్డింగులను కూల్చివేయాలని ప్రజలు కలెక్టర్ ని కోరుతున్నారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21..**



లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ లక్ష్మీదేవి పల్లి పరిసరాల్లోని గిరిజన ప్రాంతాలు ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతున్నాయి. గిరిజనుల హక్కులను రక్షించాల్సిన 1/70 చట్టం, ఐటిడిఏ నిబంధనలు ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. కళ్ళముందే భారీ బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా, ఎమ్మార్వో ఆఫీస్ కి దగ్గరలో బహుళ అంతస్తులు కడుతున్న నిద్రమత్తు వీడని ఎమ్మార్వో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ స్థాయిలో అవినీతి హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనడం లేదా భారీ కట్టడాలు చేపట్టడంపై కఠినమైన నిషేధాలు ఉన్నాయి. కానీ, కొందరు బడా వ్యాపారస్తులు గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, బినామీ పేర్లతో భూములను ఆక్రమించి కోట్లాది రూపాయల విలువైన వాణిజ్య సముదాయాలను, అపార్ట్మెంట్లను నిర్మిస్తున్నారు. కేవలం పైస్థాయి ఒత్తిళ్లతోనే ఈ అక్రమ సామ్రాజ్యం విస్తరిస్తోంది. స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఐటిడిఏ అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఉల్లంఘనలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాల్సింది పోయి, వాటికి మౌలిక వసతులు కల్పించడంలో చూపిస్తున్న ఉత్సాహం వెనుక ఉన్న మతలబు ఏమిటని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు, ఎన్నికల సమయంలో గిరిజన హక్కుల గురించి గొంతు చించుకునే ప్రజాప్రతినిధులు, ఈ అక్రమ నిర్మాణాల విషయంలో మౌనం వహించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తోంది. వీరి అండదండలు లేనిదే ఇంతటి భారీ నిర్మాణాలు సాధ్యం కాదన్నది బహిరంగ రహస్యం. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవనాల వల్ల డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. భవిష్యత్తులో వరదలు సంభవిస్తే ఈ ప్రాంతం జలమయం అయ్యే ప్రమాదం ఉంది. గిరిజనుల భూములను, వారి సంస్కృతిని కాపాడాల్సిన రాజ్యాంగవిహిత చట్టాలు ఇక్కడ తుంగలో తొక్కబడుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణా కమిటీని ఏర్పాటు చేసి, లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీలో ఏజెన్సీ పరిధిలో గత ఐదేళ్లలో నిర్మించిన అన్ని బహుళ అంతస్తుల భవనాల అనుమతులను తనిఖీ చేయాలి. అక్రమంగా నిర్మించిన వాటిని తక్షణమే కూల్చివేయడమే కాకుండా, సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన గర్జన తప్పదని గిరిజన సంఘాల నాయకులు పలు రాజకీయ పార్టీల నాయకులు హెచ్చరిస్తున్నారు

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656